# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

ఆదివారం 18 జూన్ 2023


## సౌమ్యనాథస్వామి బ్రహ్మోత్సవాలపై అధికారులతో సమీక్ష



పోస్టర్లను విడుదల చేస్తున్న అధికారులు

నందలూరు, జూన్ 17 ప్రభాతవార్త

నందలూరు మండలంలోని ప్రముఖ ప్రసిద్ధి గాంచిన శ్రీ సౌందర్యవల్లి సమేత సౌమ్యనాథస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా అన్నిశాఖల అధికారులతో సమావేశం టిటిడి డిప్యూటీ ఇఒ నటేష్ బాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈనెల 27వ తేది నుండి ప్రారంభం కానున్న నేపథ్యంలో అందరి అధికారుల అభిప్రాయం సేకరించడం జరిగింది. ఈ సందర్భంగా మండల ఎంపిపి మేడా విజయభాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పోలీసుశాఖ, ఆరోగ్యశాఖ సంబంధించిన అధికారులు తగు చర్యలు తీసుకోవాలని, అలాగే పంచాయతిరాజ్ అధికారులు శానిటేషన్ ఎప్పటికప్పుడు చూసుకోవాలని ఆయన తెలిపారు. విద్యుత్తుశాఖకు సంబంధించినవారు తొమ్మిది రోజులు జరిగే ఈ ఉత్సవాలకు ఎటువంటి లోటుపాట్లు జరగకుండా చూసుకోవాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో రాజంపేట డిఎస్‌పి చైతన్య, డిఎంహెచ్ఒ కొండయ్య, డిఎల్‌పిఒ హరిప్రసాద్, విద్యుత్తుశాఖ డిఇ, తహశిల్దారు సత్యానంద్, మాజీ సౌమ్యనాథస్వామి ఆలయ ఛైర్మన్ సౌమిత్రి, స్థానిక అధికారులు, నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీఎండీసీలో విజిలెన్స్ ఎంక్వైరీ

### - క్షుణ్ణంగా పరిశీలిస్తున్న విజిలెన్స్ ఎస్పీ

ఓబులవారిపల్లె, జూన్ 17, ప్రభాతవార్త:

మంగంపేట ఏపీఎండీసీ ప్రాజెక్టు ముగ్గురాయి అక్రమ రవాణా తరలింపుపై విజిలెన్స్ విచారణ జోరుగా సాగుతోంది. శనివారం ఏపీఎండీసీ ప్రాజెక్టు పరిధిలో ఉన్న వే బ్రిడ్జీ ముగ్గురాయి స్టాక్ పాయింట్ డెలివరీ పాయింట్ రికార్డులు లారీలకు సంబంధించి జీపీఎస్ ఎప్పుడు అక్రమ రవాణా తరలింపు జరిగిందది. సీసీ పుటేజీ తదితర వివరాలను సంబంధిత అధికారులు అడిగి తెలుసుకున్నట్లు సమాచారం. ఏది ఏమైనా శాఖాపరమైన అధికారులతో చర్చ సమావేశం జరిపినప్పుడు వవిజిలెన్స్ అధికారులు అడిగే ప్రశ్నలకు కొందరు అధికారులు సమాధానాలు చెప్పలేక తలలు పట్టుకుంటున్నట్లు ప్రచారం జోరుగా సాగుతోంది. అక్రమ తరలింపు రవాణా చేసిన రాయి ఎక్కడ డంప్ చేశారు, ఎంత పక్కదారి మళ్లించారు అనే విషయాలపైన సమగ్ర విచారణ చేపడుతున్నట్లు సమాచారం. ఏది ఏమైనా విజిలెన్స్ అధికారుల పరిశీలనలో నిగ్గు తేలే నిజాలు బయటపడే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికైనా అసలైన సూత్రధారులు విజిలెన్స్ విచారణలో తెలుస్తుందా లేదా అనేది వేచి చూడాల్సిందేనని పలువురు కార్మికులు, నాయకులు, అధికారులు చర్చించుకుంటున్నారు.

# ఖరీఫ్ పై అన్నమయ్య రైతన్న ఆశలు..!!

### - బావుల క్రింద పచ్చదనం.. ఆయకట్టంతా బీడు..!! - నేడు రానున్న నైరుతి రుతుపవనాలు..

### - చెరువులు.. కుంటల్లో అడుక్కు చేరుకున్న సాగునీరు - భూగర్భజలాలు తగ్గిపోతూ.. రైతుల్లో ఆందోళన

(అన్నమయ్య ప్రతినిధి - ప్రభాతవార్త)

ఈ ఏడాది వర్షాల కోసం అన్నమయ్య జిల్లా లోని 30 మండలాల రైతులు ఎదురుచూస్తున్నారు. అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని అన్న చందంగా నీటి వనరులున్నా వాటిని సక్రమంగా ఉపయోగించుకోలేనందున నల్ల నేలలు, ఎర్ర నేలలతో విస్తరించి ఉన్న ఇక్కడి భూములన్నీ బీడువారుతున్నాయి, బావులు, బోర్ల క్రింద మాత్రం కొంత పచ్చదనం కనిపిస్తున్నా చెరువులు, కుంటలు, మడుగుల క్రింద ఉన్న ఆయకట్టంతా సాగునీరు లేక బీడువారి ఉంది. వర్షాధారం పైనే అధికంగా ఇక్కడి వ్యవసాయం ఆధారపడి ఉండడం వల్ల ఇక్కడి రైతాంగానికి వర్షాలే మూలాధారంగా ఉన్నాయి. వర్షాలు పడితేనే ఇక్కడి ఆయకట్టు పచ్చదనం పరుచుకుంటుంది. లేదంటే బీడుగా ఉంచుకోక తప్పనిసరి పరిస్థితి. జిల్లా సగటు వార్షిక వర్షపాతం 743.7 మి.మీ. నైరుతి రుతుపవనాల వర్షాకాలాన్ని ఇక్కడ జూన్ నుండి సెప్టెంబర్ వరకు లెక్కిస్తారు. ఈ కాలాన్నే ఖరీఫ్ కాలంగా కూడా చెప్పుకోవచ్చు. ఈ మాసంలో చెరువులకు, కుంటలకు, మడుగులకు సాగునీరు చేరితే ఆయకట్టు వరి పంటతో కళకళలాడుతుంది. బావులు, బోర్ల క్రింద వరి పంటతో పాటు ఎక్కువగా వేరుశనగ, కంది పంటను పండిస్తుంటారు. ఈ జిల్లాలో వరి, వేరుశనగ, ప్రొద్దుతిరుగుడు, ప్రత్తి, తమలపాకులు ప్రముఖ వ్యవసాయ ఉత్పత్తులుగా, మామిడి, బొప్పాయి, అరటి, నిమ్మ, బత్తాయి పంటలు ప్రముఖ ఉద్యానవన పంటలుగా పండిస్తుండడం జరుగుతుంది. అక్టోబర్ నుండి డిసెంబర్ మధ్యకాలంలో ఈశాన్య రుతుపవనాలతో వర్షపాతముంటుంది. జిల్లాలో చాలావరకు ఆయకట్టు భూములు బోసిపోయాయి. బావుల క్రింద కొద్దో గొప్పో పచ్చదనం కనిపిస్తుంది. అక్కడ కూడా పంటల దిగుబడి అంతంత మాత్రమే గత ఏడాది వర్షాభావాన్ని ఎదుర్కొన్న రైతన్న ఈ ఏడాది ఖరీఫ్‌పై ఆశలు పెంచుకుంటున్నారు. బావులు, కుంటలు, చెరువులు, బోర్లు, ప్రస్తుతం



వర్షాల కోసం ఎదురుచూస్తూ భూమిని చదునుచేసిన దృశ్యం

నీరివ్వలేని స్థితికి చేరడంతో ఈ పరిస్థితి ఏర్పడింది. చెరువులు కుంటల్లో సాగునీరు అడుక్కు చేరుకున్నాయి. ఈ సాగునీరు ఏ మాత్రం పంటల సాగుకు ఉపయోగపడదు. జిల్లాలో 20కి పైగా చెరువులు, 30కి పైగా ఉన్న కుంటలు, మడుగులు, సాగునీరు తక్కువై కళ తప్పాయి. రాజంపేట నియోజకవర్గంలో అతి పెద్ద చెరువు పోలి చెరువు క్రింత 2వేల ఎకరాల ఆయకట్టు ఉంది. అయితే ఈ చెరువులో కూడా సాగునీరు అడుగంటాయి. గత పది సంవత్సరాల్లో మూడు నాలుగు సంవత్సరాలు మాత్రమే భారీ వర్షాలు పడి పంటలు పండించుకునేందుకు సరిపడే నీరు వచ్చాయి. గత సంవత్సరాన్ని మినహాయిస్తే కొన్నిమార్లు చాలా చెరువుల్లో నీరు వచ్చి నిండినా ఆరు నెలలకు మించి నీరు నిల్వ ఉందని పరిస్థితిలున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, ఇందుకు కారణం చెరువులకు శాశ్వత మరమత్తులు లేకపోవడమేనని రైతులు అంటున్నారు. దీనికి తోడు వర్షపాతం తక్కువ కావడంతో ఇక ఇక్కడి పరిస్థితి ఊహించుకోవచ్చు. చాలా చెరువులకు తాత్కాలిక మరమత్తులు చేపట్టి సరిపెడుతున్నారు. సాగునీటి సంఘాలు వచ్చిన తరువాత చెరువులకు తాత్కాలిక మరమత్తులు మాత్రం జరిగాయి. తగినన్ని నిధులు కరవవ్వడం వల్లే పూర్తిస్థాయి మరమత్తులు కరవైనట్టు ఆరోపణలున్నాయి. ఇక్కర చాలా చెరువుల పరిస్థితి ఇలాగే ఉంది. రాజంపేట ప్రాంతంలో గత సంవత్సరం ఖరీఫ్, రబీ సీజన్‌లలో వర్షాలు లేక ఆయకట్టు భూములన్నీ బీడుగా ఉన్న విషయం తెలిసిందే. ఇకపోతే బోరు, బావుల క్రింద మాత్రం తక్కువ పరిధిలోవరి, అరటి, నిమ్మ, పసుపు, తదితర పంటలు వేసినా వచ్చిన దిగుబడి మాత్రం నిరాశజనకంగా ఉంది. దీనికి తోడు ఇటీవల వీచిన పెనుగాలుల కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోయారు. అలాగే సరైన వర్షాలు లేక పెనుగాలులతో మామిడి పంట దిగుబడులు కూడా భారీగా తగ్గి రైతులు ఆశించిన మేర లాభాలు అందుకోలేకపోయారు. ఈ ఏడాది సాధారణ మామిడి దిగుబడితో పోలిస్తే 30 శాతం పైగా దిగుబడులు తగ్గాయని రైతులు అంచనా వేసుకుంటున్నారు. ఇకపోతే భూగర్భజలాలు తగ్గిపోతూ బావులు, బోర్ల క్రింద సాగు చేస్తున్న రైతుల్లో ఆందోళన వ్యక్తమవుతుంది. విద్యుత్తు అంతరాయాలు రైతులను బాధిస్తున్నాయి. దీనికితోడు ప్రకృతి వైపరీత్యాలు రైతాంతాన్ని దిక్కుతోచని స్థితికి చేరుస్తున్నాయి. ఈ పరిస్థితులను శాశ్వితంగా దూరం చేసి రైతును ఆదుకునేవారు కానరావడం లేదు. ఆధికార్లు చిత్తశుద్ధితో పనిచేసి ఇక్కడి పరిస్థితులుఇతం దారుణంగా ఉండవని రైతులు అంటున్నారు. ముఖ్యంగా నీటి వనరులు సంతృప్తికరంగా తీర్చిదిద్దాలని కోరుతున్నారు. అందువల్ల ఒక ఏడాది వర్షపాతం తక్కువైనా భూగర్భజలాలు దారుణంగా అడుగంలిపోవని చెపుతున్నారు. రాష్ట్రంలోనే పండ్లతోటలకు ప్రసిద్ధి చెందిన రాజంపేట, రైల్వేకోడూరు లలో నీటి ఎద్దడి విద్యుత్తు అంతరాయాలు, వర్షాభావ పరిస్థితులతో పండ్ల ఉత్తత్తి గణనీయంగా పడిపోతున్నది.

## జిల్లాలో ప్రణాళిక బద్ధంగా జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### ఈ కార్యక్రమంపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలి

### ముఖ్యమంత్రి కార్యాలయ కార్యదర్శి రేవు ముత్యాల రాజు





రాయచోటి, జూన్ 17 ప్రభాతవార్త :

ప్రజల సమస్యల సత్వర పరిష్కారానికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న "జగనన్న సురక్ష" కార్యక్రమాన్ని జిల్లాలో ప్రణాళిక బద్ధంగా విజయవంతం చేయాలని కలెక్టర్ గిరీష పిఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం విజయవాడ నుంచి ముఖ్యమంత్రి కార్యాలయ అదనపు కార్యదర్శి నారాయణ భరత్ గుప్తాతో కలిసి రాష్ట్ర ప్రభుత్వం త్వరలో ప్రారంభించనున్న "జగనన్న సురక్ష" కార్యక్రమం అంశంలో ముఖ్యమంత్రి కార్యదర్శి రేవు ముత్యాలరాజు జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు రాయచోటి కలెక్టరేట్లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి జిల్లా కలెక్టర్ గిరీష పి.ఎస్, జేసి ఫర్మాన్ అహ్మద్ ఖాన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కార్యదర్శి మాట్లాడుతూ... ఈ నెల 23న రాష్ట్ర ముఖ్యమంత్రి "జగనన్న సురక్ష" యాప్‌ను వీసీ ద్వారా లాంఛనంగా ప్రారంభించనున్నట్లు చెప్పారు. అనంతరం జూన్ 24 నుంచి 30 వరకు పట్టణ, గ్రామ వార్డులలో వాలంటీర్ గృహ సారధులు ఇంటింటికి వెళ్లి పౌరులలో కార్యక్రమం పై అవగాహన కల్పించి ప్రచారం నిర్వహించడంతోపాటు ప్రజల సమస్యలను నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమాన్ని డివిజన్ స్థాయి, మండల స్థాయి, గ్రామస్థాయిలో పర్యవేక్షణ చేయడానికి అధికారుల బృందాలను ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే కలెక్టర్ సారథ్యంలో జిల్లాస్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులతో కలెక్టర్ గిరీష పి.ఎస్ మాట్లాడుతూ అధికారులు బాధ్యతాయుతంగా కార్యక్రమ నిర్వహణలో భాగస్వాములు కావాలన్నారు. ముఖ్యమంత్రి యాప్‌ను ప్రారంభించిన అనంతరం వారం పాటు వాలంటీర్ గృహ సారధులు ఇంటింటికి వెళ్లి అమలవుతున్న పథకాలకు సంబంధించి పౌరులతో చర్చించి సమస్యలను గుర్తించి వాటిని నమోదు చేసుకొని, సదరు వివరాలను సంబంధిత డిజిటల్ అసిస్టెంట్లకు ఇవ్వాలన్నారు. జూలై 1 నుంచి 22 వరకు సదరు రెండు బృందాలు వారికి కేటాయించిన ప్రతి సచివాలయంను సందర్శించి, ప్రజల నుంచి అందిన విజ్ఞప్తులను పరిశీలించాలన్నారు. ప్రతి టీం వారంలో మూడు రోజులు మాత్రమే క్షేత్రస్థాయిలో పర్యటించి, సచివాలయాలను సందర్శించాలని సూచించారు. డివిజన్ స్థాయిలో ఆయా ఆర్డీవోలు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షణ చేయాలని, కలెక్టర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసే జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ జిల్లా మొత్తం కార్యక్రమాన్ని పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో గ్రామ వార్డు సచివాలయ జిల్లా కోఆర్డినేటర్ మనోహర్ రాజు, డిపిఒ ధనలక్ష్మి, జడ్పీ కోఆర్డినేటర్ రమణారెడ్డి, డీఎస్ఓ రఘురాం, సిపిఓ కృష్ణా నాయక్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

## పొదుపు సంఘాల బలోపేతంతోనే అభివృద్ధి సాధ్యం

### డిఆర్డిఏ, మెప్మా అధికారుల సమీక్ష సమావేశంలో కలెక్టర్

కడప, జులై 17 ప్రభాతవార్త :



జిల్లాలో పేదరిక నిర్మూలన, మహిళా అభివృద్ధి, సాధికారిత పొదుపు సంఘాల బలోపేతంలోనే సాధ్యం అవుతుందని కలెక్టర్ విజయ్ రామరాజు ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ సభా భవన్‌లో డీఆర్డీఏ, మెప్మా పరిధిలో జిల్లాలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో జరుగుతున్న వివిధ రకాల పనుల పురోగతిపై డీఆర్డీఏ, మెప్మా పీడీలు ఆనంద్ నాయక్, సురేష్ రెడ్డి, హౌసింగ్ డీఈ లతో కలిసి కలెక్టర్ విజయ్‌రామరాజు క్షేత్ర స్థాయి అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యంగా జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి పనులను లక్ష్యం మేరకు పూర్తి చేయాలన్నారు. "పేదలందరికీ ఇళ్ళు" గృహ నిర్మాణ పథకంలో భాగంగా స్వయం సహాయక సంఘాలకు బ్యాంకుల ద్వారా రుణాలు అందించినా గృహ నిర్మాణాలు బేస్ మెంట్ లెవెల్ ఎందుకు దాటడం లేదని కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండు వారాల్లోగా హౌసింగ్ టార్గెట్‌లో పురోగతి కనిపించాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలకు స్థానికంగా ఉన్న పాల ఉత్పత్తి దారుల ద్వారానే ఆరోగ్యకరమైన పాలను సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. పులివెందుల నియోజకవర్గంలో అముల్ కేంద్రాలకు పాలు వేయని వారిని ఆయా కేంద్రాలకు పాలు పోసేలా ప్రోత్సహించి రైతులను లాభాల బాటలో నడిపించాలన్నారు. అముల్ కంపెనీ భాగస్వామితో ముందుకు సాగుతున్న జగనన్న పాల వెల్లువ కార్యక్రమాన్ని మరింత సమర్ధవంతంగా నడిపించాలని.. జగనన్న చేయూత పథకం ద్వారా రుణాలు అందించి మహిళా పాడి రైతులు లాభాల బాటలో నడిచేలా చూడాలన్నారు. జిల్లాలో మహిళా స్వయం సహాయక సంఘాలతో పాటు వికలాంగులు, వృద్ధాప్య, ఎఫ్.పి.ఓ., రాగ్ పికర్స్, చిరు వ్యాపారుల గ్రూపులను ఏర్పాటు చేసి.. వారి జీవన ప్రమాణాలను, ఆర్థిక స్థితిని మెరుగు పరచాలన్నారు. సమాజిక భద్రతలో భాగంగా.. వృద్ధాప్య మహిళా సంఘాలను ఏర్పాటు చేసి ఆయా సంఘాల పటిష్టతకు కృషి చేయాలన్నారు. డీఆర్డీఏ, మెప్మా సిబ్బంది ప్రతి ఒక్కరూ గ్రూప్ ఫార్మేషన్, ఫైనాన్సింగ్, గ్రౌండింగ్, బుక్ కీపింగ్ మొదలైన ప్రక్రియలను క్రమం తప్పకుండా పర్యవేక్షించాలన్నారు. అంతేకాకుండా.. మండలాల్లో సచివాలయాల వారీగా ఎన్ని స్వయం సహాయక సంఘాలు వున్నాయనే వివరాలను అందజేయాలన్నారు. స్వయం సహాయక సంఘాలను భాగస్వామ్యం చేస్తూ.. జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి పనులకు సంబంధించి ఎలాంటి పెండింగ్ లేకుండా సంపూర్తి చేయాలన్నారు. ఈ సమీక్షా సమావేశంలో డీఆర్డీఏ డిపిఎంలు, ఏ.పి.డి.లు, మెప్మా సి.ఎం.ఎం.లు, సెర్ప్ సిబ్బంది పాల్గొన్నారు..

## బంగారు గెలుసు కోసం చేసిన దారుణ హత్య

సుండుపల్లి, జూన్ 17ప్రభాతవార్త:



అర్ధరాత్రి నిద్రిస్తున్న భార్యాభర్తలపై కళ్లల్లో కారంకొట్టి చేసిన దాడిలో భర్త దారుణ హత్యకు గురి కాగా భార్య తీవ్రంగా గాయపడిన సంఘటన సుండుపల్లి మండల పరిధిలోని కొండల తూర్పులో చోటు చేసుకుంది. సుండుపల్లి పోలీసులకు గాయపడిన మనోహరి అనే మహిళ ఇచ్చిన ఫిర్యాదు చేశారు. వివరాల్లోకి వెళ్తే కొండలతూర్పు గ్రామానికి చెందిన చిన్నారెడ్డిగారి రామాంజులురెడ్డి (50) తన భార్య మనోహరి బతుకుదెరువు కోసం గల్ఫ్‌కు వెళ్లింది. అక్కడి గ్రామానికి వచ్చిన ఆమె దాదాపు 45 గ్రాముల బొట్టు గొలుసు వేసుకోని తిరిగేది. అదే గ్రామానికి చెందిన పవన్‌కుమార్ అనే వ్యక్తి ఆ గొలుసుపైన కన్నేశాడు. సమీపంలోని పొలం వద్ద ఉన్న ఇంటి ముందు భార్యభర్తలు నిద్రిస్తున్న సమయంలో అదే గ్రామానికి చెందిన వపన్‌కుమార్ అనే వ్యక్తి అర్ధరాత్రి దాడి చేసి రామాంజులరెడ్డి గొంతుపై కత్తితో నరికి తన మెడలో ఉన్న బంగారు గొలుసు లాక్కోవడానికి ప్రత్నించాడని ఆ సమయంలో జరిగిన పెనుగులాటలో తనచేతికి కత్తి గాయాలైనట్లు మనోహరి తెలిపారు. సంఘటన సమయంలో కేకలు వేయడంతో సమీపంలోని ఇళ్లవారు అక్కడికి చేరుకోవడంతో పవన్‌కుమార్ పారిపోయినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. అర్ధరాత్రి విషయం తెలుసుకున్న రాయచోటి రూరల్ సిఐ లింగప్ప సుండుపల్లికు చేరుకొని ఎస్ఐ రామక్రిష్ణారెడ్డి, ఏఎస్ఐ రమణ, పోలీసులతో కలిసి కొండల తూర్పుకు చేరుకుని సంఘటనాస్థలాన్ని పరిశీలించి రామాంజులురెడ్డి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రాయచోటి వైద్యశాలకు తరలించారు. సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడంతో పాటు నిందితుని కోసం ఎస్ఐ రామక్రిష్ణారెడ్డి ప్రత్యేక బృంధంతో గాలిస్తున్నారు. దాడిలో గాయపడిన మనోహరిని చికిత్సకు పంపారు.

## అమ్మఒడికి అమ్మల్లో అలజడి

రాయచోటి, జూన్ 17 ప్రభాతవార్త :




అమ్మ ఒడి పథకం పై విద్యార్థిని విద్యార్థుల అమ్మల్లో అలజడి నెలకొంది ఈ పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 28వ తేదీన విద్యార్థుల తల్లుల బ్యాంక్ ఖాతాల్లో నగదు జమ చేయనుంది ప్రభుత్వం తొలి ఏడాది రూ.15 వేలు రెండో ఏడాది రూ.14 వేలు గత ఏడాది రూ.13000 లు చొప్పున తల్లుల ఖాతాలకు జమ చేసింది 2023 అమ్మ ఒడి పథకంపై ప్రభుత్వం విడుదల చేసిన ఉత్తర్వులులో ఈ సంవత్సరం 13000 రూపాయలు జామ చేయనున్నట్లు పేర్కొన్నారు మరో రెండు వేల రూపాయలు బాత్ రూములు లెట్రిన్ల నిర్వహణకు, పాఠశాలల భవనాల నిర్వహణ నిధికి వినియోగిస్తారని పేర్కొన్నారు. ప్రైవేటు పాఠశాలల్లో చదివే విద్యార్థుల తల్లులకు కోతపెట్టే 2000 నగదులో వెయ్యి రూపాయలు జిల్లా టాయిలెట్ నిర్వహణ నిధికి, మరో వెయ్యి రూపాయలు జిల్లా పాఠశాలల నిర్వహణ నిధి, ఖాతాలకు జమ చేస్తారని తెలిపింది. పదవ తరగతి తర్వాత ఇంటర్లో చేరే వారికి పథకం కొనసాగుతుందని పేర్కొంది. ఐటిఐ, పాలిటెక్నిక్, ట్రిబుల్ ఐటీ లో చేరే వారికి విద్యా దీవెన, వసతి దీవెన, పథకాలు వర్తిస్తాయని వారికి అమ్మబడి ఉండదని స్పష్టం చేసింది. ఈనెల 22న లబ్ధిదారుల జాబితా ప్రకటించి 28న అమ్మబడి నగదు ఖాతాల్లో జమ చేయనున్నట్లు పేర్కొన్నారు. ప్రతి విద్యార్థికి అమ్మ ఒడి అందజేస్తామని ఎన్నికల ముందు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఇంటికి ఒక విద్యార్థిని పరిమితం చేశారు. ఆ తర్వాత క్రమక్రమంగా నిబంధనలు అమలు చేస్తూ అర్హులను అనర్హులుగా ఈ పథకానికి దూరం చేస్తున్నారు. హాజరు శాతంతో పాటు ఆంక్షలు మధ్య అమ్మఒడి ఎందరికి వస్తుందోనని సందేహాలు వెంటాడుతున్నాయి. ప్రస్తుతం జాబితాలు రూపొందించారు. విద్యా సంవత్సరంలో విద్యార్థి హాజరు నమోదు, బ్యాంక్ అకౌంట్ అనుసంధానం వంటి అంశాలను తప్పనిసరి చేశారు. గతంలో బ్యాంక్ ఐఎఫ్ఎస్సి కోడ్ మేరకు డబ్బును జామ చేసేవారు గత ఏడాది నుంచి ఎన్ పిసిఐ కి కనెక్ట్ చేస్తేనే నగదు జమ అవుతుంది. తల్లిదండ్రులకు ఎక్కువగా జీరో అకౌంట్, ద్వాక్రా ఇతర త్రా అకౌంట్ ఉన్నాయి. ఎక్కువమంది మహిళలకు రెండు లేక మూడు అకౌంట్స్ ఉండడంతో దేనికి ఆధార్ మొబైల్ నెంబర్ అనుసంధానంలో ఉందనే విషయం చెప్పలేదు ఏ అకౌంట్ కు ఎన్పీసీఐకి కనెక్టివిటీ ఉందో తెలియక బ్యాంకులు చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. అమ్మబడి నాలుగో సంవత్సరం అన్నమయ్య జిల్లాలో ఎంతమంది ఖాతాలలో జమ కానుందో తెలియని పరిస్థితి ఏర్పడింది జాబితాలో తమ పేర్లు ఉన్నాయో లేదో తెలుసుకునేందుకు తల్లిదండ్రులు సచివాలయం సంప్రదిస్తున్నారు.

**ఎనిమిది అంశాలతో లబ్ధిదారుల ఎంపిక :**

అమ్మ ఒడి అర్హతకు ప్రభుత్వం విధించిన ప్రమాణాలు సక్రమంగా ఉన్నాయా లేదా అనే అంశాలతో పాటు మరో 8 గ్రీవెన్స్ అంశాలు పరిశీలించనున్నారు. విద్యార్థి 75% హాజరు, 300 యూనిట్ల లోపు కరెంట్ బిల్లు, కారు లేదా జీపు, పొలం పరిమితి, గ్రామీణ ప్రజల కుటుంబ ఆదాయం నెలకు పదివేలు, పట్టణాల్లో 12,000, మున్సిపాలిటీ పరిధిలో 1000 చదరపు అడుగులకు మించి స్థలం ఉండకూడదని నిబంధనలు ఉన్నాయి. విద్యార్థి తల్లి ఆధార్ ద్వారా జగనన్న విద్యా దీవెన పొందుతున్నారా మ్యాపింగ్ నమోదు అయిందా లేదా అనే అంశాలను క్షుణ్ణంగా పరిశీలించనున్నారు. లబ్ధిదారుల బ్యాంక్ అకౌంట్లో నేషనల్ పేమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు లింక్ ఉండాలన్న నియమం కూడా ఇబ్బందులకు గురిచేస్తుంది. అమ్మబడి లబ్ధిదారుల జాబితా తయారీపై ఎప్పటికప్పుడు కసరత్తు తప్పడం లేదు. గతంలో పాఠశాలకు లాగిన్ ఇచ్చిన ప్రభుత్వం ప్రస్తుతం సచివాలయాల్లోని వెల్ఫేర్ అసిస్టెంట్ల లాగిన్లకు తల్లిదండ్రులను సచివాలయాలకు పంపించి విద్యార్థుల సమాచారాన్ని సరి చేయిస్తుంది జిల్లాలోని గ్రామ సచివాలయాలకు జాబితాలను పంపించాం అమ్మబడి అర్హుల జాబితా పరిశీలన ప్రక్రియ జరుగుతుంది. ప్రభుత్వ నిబంధనలు కనుగుణంగా ఈ పరిశీలన సాగుతుంది అని విద్యాశాఖ అధికారులు తెలియజేస్తున్నారు.

# బద్వేలులో కల్వర్టులు పూడ్చిందెవరు?

### భూ కబ్జాలపై సిట్ వేయడం ఖాయం - రాబోయే ఎన్నికలే సవాల్

### అభివృద్ధి చేసింది మీరా? మేమా? ప్రజల్లోకి వెళ్దాం

### - మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, యువనేత రితీష్ రెడ్డి, అధ్యక్షులు లింగారెడ్డి

బద్వేలు, జూన్ 17 ప్రభాతవార్త :

బద్వేలులో కబ్జాలకు పాల్పడిందెవరు? కల్వర్టులు పగలగొట్టి నిర్మాణాలు చేపట్టిందెవరు? అధికారులకు, ప్రజలకు తెలియదా? టీడీపీ నాయకులపై విమర్శలు చేయడం ఏమిటని మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, యువ నేత రితీష్ రెడ్డి, టీడీపి జిల్లా అధ్యక్షులు లింగారెడ్డి మండి పడ్డారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ యువగళం పాదయాత్రలో నారా లోకేష్ వైసీపీ నాయకులపై విమర్శలు చేసినవన్నీ వాస్తవాలని, వాటిని సరిదిద్దుకునే ప్రయత్నంలో వైసీపీ నాయకులు టీడీపీ పై విమర్శలు చేయడమేగాక ఫ్లెక్సీలు చింపివేశామంటూ పాదయాత్రకు రోడ్లు పగలగొట్టామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి సభలు పెట్టినపుడు ఎంత పెద్ద వృక్షాలు తొలగించడమే కాకుండా రోడ్లన్నీ బారికేడ్లతో నిర్మించినపుడు కనపడలేదా? అయినా అనుమతి తీసుకొని మేము ముందుకెళ్ళాము తప్ప ఎక్కడే గానీ అతిక్రమించిన దాఖలాలు లేవన్నారు. బద్వేలు, పోరుమామిళ్ళలో ఎన్ని భూ కబ్జాలు జరిగాయో వాటన్నిటిపై టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సిట్ వేసి పేదలకు భూములు పంపిణీ చేస్తామన్నారు. ఎమ్మెల్యే డా॥ సుధ భూమి కబ్జాకు గురైతే సమస్యను కలెక్టర్ ద్వారా పరిష్కరించుకున్నారే ఇక్కడ ఒక ఆడబిడ్డ నియోజకవర్గంలోని ఒక ఓటరు అయిన లక్ష్మీదేవి అనే మహిళ ఇంటిని వైసీపీ నాయకులు వందల మంది దాడి చేసి గృహం లేకుండా చేస్తే ఒక ఆడబిడ్డగా ఎందుకు సమాధానం చెప్పవని ఎమ్మెల్యేను ప్రశ్నించారు. మైదుకూరు రోడ్‌లో మున్సిపల్ ఛైర్మెన్ రాజగోపాల్ రెడ్డి కల్వర్టును పగలగొట్టించి ఇల్లు నిర్మిస్తే అధికారులు ఏమి చేస్తున్నారు? అది కబ్జా కాదా? బద్వేలులో ఎల్ఈడి లైట్లు వేసింది మేము, త్రాగునీటి ట్యాంకులు నిర్మించింది మేము, రోడ్లు వేసింది మేము, అభివృద్ధి చేశామని చెప్పుకోవడం సిగ్గు చేటన్నారు. రూ.130 కోట్లు పనుల్లో చేసింది రూ.30 కోట్లు అయితే వాటిలో నాణ్యత లోపిస్తే బిల్లులే ఇంత వరకు రాలేదు, దానికి మళ్ళీ కమీషన్ తీసుకొని వైసీపీ కాంట్రాక్టర్లనే మోసగించిన నాయకులు వారు. రాబోయే ఎన్నికలే మాకు సవాల్ అని, ఎన్నికల్లో ఎవరి సత్తా ఏమిటో త్వరలో తెలుస్తుందని వారన్నారు. తెలుగు గంగను తెచ్చింది వీరారెడ్డి అని మరిచారా? వీరారెడ్డి పేరు మీద ఎన్ని సేవా కార్యక్రమాలు చేశాము, వైసీపీ నాయకులు ఒక్కరైనా ఏ కార్యక్రమాలు చేశారు, ఒక ప్రైవేట్ సంస్థ అయిన సెంచరీ ప్లైవుడ్ ద్వారా ఎంత మందికి ఉద్యోగాలు ఇచ్చారో నాయకులే చెప్పాలన్నారు. ముఖ్యమంత్రి కడప జిల్లా వాసి అయి ఉండి కూడా ఏమీ చేయలేదని, కుందూ నది, వెలుగోడు ఇంత వరకూ పూర్తి చేయలేదన్నారు. అలాగే సోమశిల నుంచి 2 టిఎంసీలు నీటిని బద్వేలు చెరువులకు తరలించేందుకు జీవోను తీసుకువస్తే రద్దు చేశారన్నారు. అంతే కాకుండా పోరుమామిళ్ళ నుండి బద్వేలు రహదారిని నిర్మించింది టీడీపీ కాదా? అన్నారు. మాటలతో మభ్యపెట్టి ప్రజలను వంచనకు గురిచేస్తున్న వైసీపీ నాయకులు టీడీపీ పై విమర్శలు చేయడం ఏమిటన్నారు. ఫ్లెక్సీలు చింపివేశామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. 30 మంది పోలీసులు యువగళం యాత్రలో ఛైర్మెన్ కార్యాలయం దగ్గర కాపలా ఉంటే ఫ్లెక్సీలు ఎవరు చింపింది కనపడలేదా? ఇది రాద్ధాంతం చేయడానికి కనపడిందా? అని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో డా॥ ఓబుళాపురం రాజశేఖర్, మండలాల అధ్యక్షులు గుర్రంపాటి వెంగల్ రెడ్డి, టివిఎస్ రవి, మల్లిఖార్జున రెడ్డి, సుధాకర్ రెడ్డి, రామచంద్రా రెడ్డి, భైరవ ప్రసాద్, విజయారెడ్డి, వెంకటరామి రెడ్డి, కొంకుల రాంబాబు, మండల ఉపాధ్యక్షులు రామమోహన్ రెడ్డి, సర్పంచ్‌లు సుధాకర్, రామచంద్రారెడ్డి, శ్రీనివాసులు, లకిడి విజయ భాస్కర్, సీతా వెంకటసుబ్బయ్య, సమ్మెట అబ్రహం, పిఆర్‌పి వెంకట సుబ్బయ్య, తుడిమెళ్ళ వెంకట సుబ్బయ్య, అల్లం వెంకట సుబ్బయ్య తదితర టీడీపీ నాయకులు పాల్గొన్నారు.





మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, యువనేత రితీష్ రెడ్డి, కబ్జాలపై వివరిస్తున్న మాజీ ఎమ్మెల్యే విజయమ్మ.

## రేషన్ బియ్యం స్కాం నిందితుడు కోర్టులో లొంగుబాటు

### - జ్యుడిషియల్ రిమాండ్‌కు ఆదేశించిన మెజిస్ట్రేట్

తంబళ్లపల్లె, జూన్ 17, ప్రభాతవార్త:





గత ఏడాది అక్టోబరులో తంబళ్లపల్లె మండలానికి చెందిన రేషన్ బియ్యం భారీ కుంభకోణం జరిగి నిందితులు పరారీలో ఉండగా శుక్రవారం సాయంత్రం ఎ-2 ముద్దాయి స్థానిక జూనియర్ సివిల్ జడ్జీ ఎదుట లొంగిపోవడంతో మెజిస్ట్రేట్ నిందితునికి జ్యుడిషియల్ రిమాండ్‌కు ఆదేశించారు. వివరాల్లోకెళ్తే గత ఏడాది అక్టోబరు 28వ తేదీ తంబళ్లపల్లె మండలానికి చెందిన రేషన్ బియ్యం భారీ కుంభకోణం జరిగి రాష్ట్ర స్థాయిలోనే సంచలనం సృష్టించింది. మండలానికి చెందిన రేషన్ బియ్యం భారీ కుంభకోణం జరిగి రాష్ట్ర స్థాయిలోనే బియ్యం భారీ కుంభకోణం జరిగి రాష్ట్ర స్థాయిలోనే సంచలనం సృష్టించింది. మండలానికి చెందిన రేషన్ బియ్యం పక్కదారి పట్టి సుమారు వెయ్యి టన్నుల రేషన్ బియ్యం, 20 టన్నుల కందిపప్పు, మూడు టన్నుల పంచదార కుంభకోణం జరిగిదని విలువ రూ.4.50 కోట్లుగా అప్పటి అధికారులు లెక్క తేల్చారు. ఈ బియ్యం కుంభకోణంలో అప్పటి ఇన్‌ఛార్జి డీటీ హరిప్రసాద్, కంప్యూటర్ ఆపరేటర్ సదాశివలు ప్రధాన నిందితులుగా నిలిచారు. అప్పట్లో ఈ భారీ రేషన్ బియ్యం స్కాంపై కలెక్టర్ గిరీషా పీఎస్ మదనపల్లి ఆర్డీవో మురళీ ఆధ్వర్యంలో త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేశారు. ఈ త్రిసభ్య కమిటీ బియ్యం స్కాంపై జిల్లా స్థాయి నుంచి డివి జన్, మండల స్థాయిలో తంబళ్లపల్లె, పెద్దమండెం రేషన్ షాప్ డీలర్లతో సహా పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి ఈ స్కాంలో డీటీ హరిప్రసాద్, సదాశివలను నిందితులుగా గుర్తించి తంబళ్లపల్లె పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ భారీ స్కాంపై ములకల చెరువు సి.ఐ. సాదిక్ అలీ ఆధ్వర్యంలో ఎస్సై శోభారాణి నిందితులపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. రేషన్ బియ్యం స్కాంలో నిందితులు హరిప్రసాద్, సదాశివలు నాటి నుంచి పరారీలో ఉన్నారు. ఈ క్రమంలోఏ2 ముద్దాయి సదాశివ తంబళ్లపల్లె జూనియర్ సివిల్ జడ్జీ ఉమర్ ఫరూక్ నిందితునికి జ్యుడిషియల్ రిమాండ్‌కు ఆదేశించారు. రేషన్ బియ్యం భారీ స్కాంలో ఏ1 ముద్దాయిగా ఉన్న డీటటీ హరిప్రసాద్ నేటికీ పరారీలో ఉన్నాడు.

## పశువైద్య భీమాను సద్వినియోగం చేసుకోండి

### ఎమ్మెల్యే నవాజ్‌బాషా

**మదనపల్లె, జూన్ 17 ప్రభాతవార్త :**



పాడిరైతులు పశువైద్య భీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలంటూ ఎమ్మెల్యే నవాజ్‌బాషా తెలిపారు. శనివారం పట్టణంలోని పశువైద్య కేంద్రంలో పాడిరైతులకు సబ్సిడీతో పశుగ్రాస విత్తనాలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పాడిరైతులకు అనేక పథకాలను ప్రవేశపెట్టారన్నారు. పశుగ్రాసం కోరకు విత్తానాలు ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ప్రతిరైతు పాడిఆవుకు, గొర్రెలకు భీమా రుసుం చెల్లించి భీమా పథకాన్ని పొందాలన్నారు. గ్రామాల్లో రైతులకు పశువైద్య అధికారులు ఈ పథకం పట్ల అవగాహన కల్పించాలన్నారు. ఇప్పటికే ప్రభుత్వం రైతుబరోసా, పంటభీమాల ద్వారా అన్ని విధాల రైతులను ఆదుకొంటొందన్నారు.పశువైద్య శిబిరాలను ఏర్పాటు చేసి పాడిఆవులకు మెరుగైన వైద్యచికితలు అందించాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటి డైరెక్టర్ కోటేశ్వర్‌రావు, అసిస్టెంట్ డైరెక్టర్ కె.రోహిణి, విశ్వేశ్వర్‌రెడ్డి, వైద్యులు ప్రసాద్‌రెడ్డి, దివ్య, సీనియర్ అసిస్టెంట్ నరసింహారెడ్డి, వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలి

### మున్సిపల్ ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి

**మదనపల్లె, జూన్ 17 ప్రభాతవార్త :**



విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని మున్సిపల్ ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి తెలిపారు. శనివారం పట్టణంలోని బెంగుళూరు రోడ్డు లో ఉన్న నెహ్రూమున్సిపల్ పాఠశాలలో మద్యాహ్న భోజన పథకాన్ని కౌన్సిలర్ గిరిజాసాయిశేఖర్‌రెడ్డితో కలసి ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధ్యాయులు మద్యాహ్న భోజన పథకంకు సంబంధించి ప్రభుత్వ మెనూ ప్రకారం పౌష్టికాహారాన్ని అందించాలన్నారు. ప్రతిరోజూ విద్యా ర్థులకు నాణ్యమైన ఆహారాన్ని ఒడ్డించాలన్నారు. అనంతరం విద్యార్థులకు జగ నన్న ఆణిముత్యాల పథకాన్ని అందించారు. పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ఈ పథకం ద్వారా నగదును అందజేశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను కూడా బోధించాలని ఉపాధ్యాయులను సూచించారు. కౌన్సిలర్ గిరాజ సాయిశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ఎంఈఓ ప్రభాకర్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు నాగసులోచన, వైసిపి నాయకులు సాయిశేఖర్‌రెడ్డి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నైపుణ్యంతోనే పరిజ్ఞానం పెంపొందించుకోవచ్చు

### జేఎన్‌టియు వైస్‌ఛాన్సలర్ రంగ జనార్ధన్

**మదనపల్లె, జూన్ 17 ప్రభాతవార్త :**



నైపుణ్యంతోనే అధ్యాపకులు పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చునని అనంతపురం జేఎన్‌టియు వైస్ ఛాన్సలర్ ఎన్‌జి. రంగా జనార్ధన్ తెలిపారు. ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం ఫ్యాకల్టి డెవలప్‌మెంట్‌సెల్ జేఎన్‌టియు ఐఎస్‌టిఈ చాప్టర్ ఏపి విభాగంతో కలసి ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్సీ అండ్ డేటా సైన్స్ కోసం ఐదురోజులు ఫ్యాకల్టి డెవలెప్ మెంటు ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా హాజరై ఆయన మాట్లాడుతూ ఈ ప్రోగ్రామ్‌ల ద్వారా అధ్యాపకులు పరిజ్ఞానం నైపుణ్యం అప్‌గ్రేడేషన్ సులభతరం చేయడానికి జేఎన్‌టియు స్థాపించబడిన అనుబంధ కళాశాలల ఫ్యాకల్టి ఇన్‌డెక్షన్ శిక్షణ కోసం అవకాశాలను నిర్దేశించబడిందన్నారు. డాక్టర్ ఆర్‌ఎండి.షఫి మాట్లాడుతూ విద్యా ర్థులు, అధ్యాపకులకు ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందాలంటే ఎంతగానే కృషి చేయాల్సి అవసరం ఉందన్నారు. అధ్యాపకులందరికి సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల అధ్యక్షులు నాగమల్లారెడ్డి, డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామ లింగారెడ్డి, ప్రిన్సిపాల్ సతీష్‌బాబు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## జగనన్న విద్యాకానుక విద్యార్థులకు ఓ వరం

### మున్సిపల్ వైస్‌చైర్మెన్ జింకా చలపతి

**మదనపల్లె, జూన్ 17 ప్రభాతవార్త :**



జగనన్న విద్యాకానుక విద్యార్థులకు ఓ వరంలాంటిదని మున్సిపల్ వైస్ ఛైర్మెన్ జింకా చలపతి అన్నారు. శనివారం మున్సిపల్ పరిధిలోని ఒడ్డిపల్లెలో ఉన్న దివ్యజ్యోతి మున్సిపల్ పాఠశాలలో విద్యార్థులకు జగనన్న విద్యాకిట్లును ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైస్‌ఛైర్మెన్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రాథమిక స్థాయి నుంచి నాణ్యమైన విద్యను పొందడానికి జగనన్న విద్యాకానుక కిట్లును పంపిణీ చేయడం జరిగిందన్నారు. నాణ్యమైన ఆహారాన్ని అందించేందుకు కూడా జగనన్న గోరుముద్ద పేరుతో మద్యాహ్న భోజనాన్ని విద్యార్థలకు ఒడ్డించడం జరుగుతుందన్నారు. ప్రతి విద్యార్థి ప్రాథమిక స్థాయిలోనే క్రమశిక్షణ తో కూడిన నాణ్యమైన విద్యను అభ్యసించాలన్నారు. కార్పోరేటు పాఠశాలలకు దీటుగా మున్సిపల్ పాఠశాలల్లో కూడా ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్యను భోధించాలన్నారు.

## జగనన్న ఆణిముత్యాల కిట్లు పంపిణీ

**రామసముద్రం, జూన్ 17 ప్రభాతవార్త**



జగనన్న ప్రభుత్వంలో ప్రతి విద్యార్థి ఆణిముత్యమేనని ఎమ్మెల్యే నవాజ్ బాషా పేర్కొన్నారు. శనివారం మండలంలోని మినికి గోకుల్ కళ్యాణ మండపంలో ఉన్నత పాఠశాలలో పదవ, ఇంటర్ మీడియట్ ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు నగదు, సర్టిఫికెట్లు పంపిణీ చేవారు. ఇందులోభాగంగానే విద్యార్థులకు విద్యాదీవెన కిట్లును కూడా పంపిణీ చేశారు. ఒక్కో విద్యార్తికి మూడుజతల యూనిఫాం, సాక్సులు, బూట్లు, స్కూల్‌బ్యాగు, తదితర వస్తువుల తో కూడిన కిట్లు పంపిణీ చేశారు. విద్యారంగంలో వినూత్నమైన మార్పులకు సిఎం జగన్ మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టారన్నారు. బడి, నాడునేడు జగనన్న ఆణిముత్యాలు, విద్యాదీవెన వంటి పథకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో జడ్పిటిసి రామచంద్రారెడ్డి, ఎంపిపి కుసుమకుమారి, సింగిల్‌విండో ఛైర్మెన్ కేశవరెడ్డి, కొండూరు క్రిష్ణారెడ్డి, దొడ్డిపల్లె ఆనంద్, తహశీల్దార్ దైవరాజన్, ఎస్ఐ చంద్రశేఖర్, ఎంఈఓ హేమలత, సర్పంచ్‌లు, ఎంపి టసిలు, మండల అధికారులు పాల్గొన్నారు.

## వైకాపా నాయకుడితో పాటు కుటుంబ సభ్యులపై కేసు నమోదు

**మదనపల్లెక్రైం, జూన్ 17 ప్రభాతవార్త:**

యువతిపై దాడిచేయడంతో పాటు ఆమెను అసభ్యంగా తిట్టడంతోఆమె ఆత్మహత్యకు యత్నించిన సంఘటనపై నిందితులపై కేసు నమోదు చేసినట్లు రూరల్ సిఐ సత్యనారాయణ తెలిపారు. సిఐ కథనం మేరకు మదనపల్లెరూరల్ వేంపల్లి హరిజనవాడకు చెందిన యువతిని అదే గ్రామానికి చెందిన టమోటా మార్కెట్ యార్డు డైరెక్టర్ బయన్న, అతని భార్య చిన్నరెడ్డెమ్మ వారి కుమారుడు వేంపల్లి హరిజనవాడ వాలంటీర్ కళ్యాణ్‌పై కేసు నమోదు చేశామన్నారు. గ్రామానికి చెందిన రామలక్ష్మికి ప్రభుత్వం ఇళ్ళు మంజూరు చేసిందన్నారు. అయితే ఈ ఇంటికి సంబంధించి పునాది బిల్లు పెట్టకుండా బయన్న సచివాలయ సిబ్బందితో చెప్పి పిలిపించారన్నారు. ఈ విషయం తెలిసి రామలక్ష్మి ఆమె కుటుంబ సభ్యులు సచివాలయ సిబ్బందిని కోరడంతో బయన్న చెబితే బిల్లు పెడుతామని చెప్పడంతో రామలక్ష్మి గ్రామానికి వచ్చి తిట్టడంమొదలు పెట్టడంతో చిన్నరెడ్డమ్మ, బయన్న కళ్యాణ్‌లు వారిపై గొడవకు వెళ్లారన్నారు. రామలక్ష్మి ఇంట్లో ఉన్న మేనకొడలైన యువతిని బయన్న భార్య అసభ్యంగా తిట్టింది. దీంతో మనస్థాపానికి గురైన ఆమె పెనాయిల్ తాగి ఆత్మహత్యకు యత్నించింది. ఉద్దేశపూర్వకంగా యువతిని చిట్టి ఆమె ఆత్మహత్యకు యత్నించేలా చేశారని చిన్నరెడ్డమ్మ, జయన్న, కళ్యాణ్‌లపై కేసు నమోదు చేశామని సిఐ తెలిపారు.

## విద్యార్థులు స్కిల్స్‌ను పెంచుకోవాలి

**కురబలకోట, జూన్ 17 ప్రభాతవార్త :**



ఇంజనీరింగ్ విద్యార్థులు స్కిల్స్‌ను పెంపొందించు కోవాలని ముఖ్య అతిధి షణ్ముకసాయి అన్నారు. శనివా రం మిట్స్ కళాశాలలో ఈఎస్‌ఈ విభాగం వారు కెరీర్ అండ్ గైడెన్స్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిధిగా పాల్గొన్న షణ్ముకసాయి మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు హాజరయ్యే ప్రతి ఒక్కరూ కంపెనీ సమాచారంతో పూర్తి అధ్యా యనం చేయాలన్నారు. ఇంటర్వ్యూలకు 10నిమిషాల ముందుగా హాజరు కావాలన్నారు. తొలుత ఇంప్రె షన్ కలిగి ఉండాలన్నారు. అభ్యర్థులు ధైర్యంగా ఆత్మవిశ్వాసంతో వ్యవహరించా లన్నారు. సబ్జెక్టుపై మంచి పట్టు కలిగి ఉండాలి దీంతో పాటు బాడి ల్యాంగేజ్ కూడా ఉండాలన్నారు. కార్యక్రమంలో విభాగాది పతులు డాక్టర్ కల్పన, కోఆర్డినేటర్ సాహిద్, కిరణ్‌లతో విద్యార్థులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష పథకాన్ని విస్తృతం చేయండి

### - ఎంపీడీవో ఆనంద్‌కుమార్

**తంబళ్లపల్లె, జూన్ 17, ప్రభాతవార్త:**



తంబళ్లపల్లె మండలంలోని సచివాలయాల పరిధిలోని గ్రామాల్లో జనన్న సురక్ష పథకాన్ని విస్తృతం చేయాలని ఎంపీడీవో ఆనంద్‌కుమార్ సూచించారు. శనివారం ఎంపీడీవో కార్యాలయంలో తహసీల్దార్ కళావతితో కలిసి కార్య దర్శులు, వీఆర్వోలకు జగనన్న సురక్ష పథకం నిర్వహణపై పలు సూచనలు, సలహాలు చేశారు. మారుమూల గ్రామాల్లో ఇంటిగ్రేటెడ్ సర్టిఫికెట్, ఇన్‌కం సర్టిఫి కెట్, క్యాస్ట్, బర్త్, మ్యారేజ్, డెత్, మల్టీషియన్ వాటర్ ట్రాన్సాక్షన్ అండ్ కరెక్షన్స్ సర్టిఫికెట్, ఫ్యామిలీ మెంబర్, మొబైల్ నెంబర్ అప్‌డేషన్, ఆధార్‌కార్డు, క్రాప్ట్ కల్టివేటర్ రిజిస్టర్ కార్డుతో పాటు పలు సర్టిఫికెట్లపై కూలంకషంగా సర్వే నిర్వహించి సర్టిఫికెట్లు లేని వారికి సర్టిఫికెట్లు పొందడానికి పూర్తి స్థాయిలో సహకరించాలన్నారు. ఈ కార్యక్రమం ద్వారా మారుమూల గ్రామాల్లో ఏ ఒక్కరూ సర్టిఫికెట్ల కోసం కార్యాలయాల చుట్టూ తిరిగే ఆస్కారం లేకుండా చేయాలన్నారు. కార్యక్రమంలో మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, మండల రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## ముగిసిన వాలంటీర్ల ఇంటర్వ్యూలు

**తంబళ్లపల్లె, జూన్ 17, ప్రభాతవార్త:**



తంబళ్లపల్లె మండలంలో ఖాళీగా ఉన్న వాలంటీర్ పోస్టులకు శనివారం ఎంపీడీవో కార్యాలయంలో అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ సందర్భం గా ఎంపీడీవో ఆనంద్‌కుమార్ విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని కుక్కరాజుపల్లి, రెడ్డికోట పంచాయతీలోని వాలంటీర్ పోస్టుల అభ్యర్థులకు ఇంట ర్వ్యూలు ముగిశాయని ప్రతిభ కనబరిచిన వారిని ఎంపిక చేయడం జరుగు తుం దన్నారు. ఎంపికైన వాలంటీర్లు గ్రామంలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు చేయడానికి తగు సూచనలు, సలహాలు చేస్తామన్నారు. వాలంటీర్లు ప్రభుత్వ అభివృద్ధి ఫలాలు నిష్పక్షపాతంగా ప్రజలకు చేరే విధంగా తర్ఫీదు ఇస్తామని తెలిపారు. సీనియర్ అసిస్టెంట్ బాలకృష్ణ నాయక్, రెడ్డికోట కార్యదర్శి సుదర్శన్ పాల్గొన్నారు.

## మోటారు చోరీపై పోలీసులకు ఫిర్యాదు..

**ప్రొద్దుటూరు క్రైం, జూన్ 17, ప్రభాతవార్త:**



రంగసత్రం దేవుని మాన్యం భూమిని రాజోలి జోగిరెడ్డి కుమారుడు దొరస్వామి రెడ్డి 15 సంవత్సరాలుగా కవులకు చేసు కుంటున్నాడు. ఆ భూమిలోనే అప్పట్లోనే మోటారు వేసుకొని ఆ మోటారుతో నీళ్ల పారకట్టుకుంటూ వ్యవసాయం చేసుకుం టూ ఉండేవాడని గుర్తు తెలియని వ్యక్తులు మోటారు బాడీ చోరీ చేసినట్లు ఆయన పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈనెల 16వ తేదీ మోటారును వదిలి గడ్డి కయ్య లకు నీరు పారకట్టి వచ్చినట్లు ఆయన తెలిపారు. శనివారం ఉదయం మోటారు వదులుదామని వెళ్లగా అక్కడ మోటారు పైపు బాడీ అంతా తీసుకుపోయారని తనకు న్యాయం చేయాలని ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. గుర్తు తెలియని దుండగులు విద్యుత్తు షాక్ తగిలితే వైర్లు అర్తు పెట్టడం జరిగిందని గుర్తించడంతో ప్రాణ నష్టం జరగలేదని బాధితుడు వాపోయాడు. దీనిపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఉన్నతాధికారులు చర్యలు తీసుకొని న్యాయం చేయాలి : బాధితులు

**పోరుమామిళ్ల రూరల్, జులై 17 ప్రభాతవార్త :**

పోరుమామిళ్ల మండలం నాగలకుంట్ల గ్రామానికి చెందిన చెన్నుబోయిన పెద్ద వెంకటయ్య తల్లి అంకమ్మకు అక్కల రెడ్డిపల్లి రెవిన్యూ పొలంలో సర్వే నెంబర్ 1705-3 లో1ఎకరా15 సెంట్లు భూమిని ఇచ్చారని ఆ భూమిని కలసపాడు మండలం ముదిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన చిట్టి బోయిన గంగరాజు చొరవతో మూరబోయిన అంకయ్య వారసులు తమకు తెలియకుండా రాజంపేట నియోజకవర్గం చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి సాహెబ్ మహమ్మద్ కు విక్రయించారని బాధితులు పెద్ద వెంకటయ్య భార్య నారమ్మ కుమారులు శ్రీనివాసులు ఆరోపించారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ తమ తల్లి అంకమ్మకు1935వ సంవత్సరంలో పసుపు కుంకుమ ద్వారా1 ఎకర 15 సెంట్లు భూమిని తమ పుట్టింటి వారు ఇచ్చారన్నారు. ఆ భూమిలో వ్యవసాయ బోరు విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేసుకొని పంటలు వేసుకుని జీవనం సాగిస్తున్నామని వారు ఆరోపించారు. ఇటీవల తమకు తెలియకుండా తమ బావ మూరబోయిన అంకయ్య వారసులు పసుపు కుంకుమకు ఇచ్చిన భూమిని ఆన్లైన్ చేయించుకొని తమదే భూమి అంటూ రియల్ ఎస్టేట్ వ్యాపారికి రిజిస్ట్రేషన్ చేసి విక్రయించారని వారు వాపోయారు. అదేవిధంగా భూమికి వేసిన కంచెను దౌర్జన్యంగా డోజర్ తో పగలగొట్టి తమకు నష్టం కలిగించారని వారు ఆరోపించారు. ఈ విషయంపై రెవెన్యూ అధికారులకు సైతం పోరుమామిళ్ల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామని. కానీ ఎవరు పట్టించుకోలేదని వారు ఆరోపించారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని బాధితులు కోరారు

## పురుషుల, మహిళల కేంద్ర కారాగారంలో న్యాయవిజ్ఞాన సదస్సు

**కడప లీగల్, జూన్ 17, ప్రభాతవార్త:**

పురుషుల, మహిళల కడప కేంద్ర కారాగారంలో శనివారం లీగల్ ఎయిడ్ క్లినిక్‌ను అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి, ఫుల్ అడిషనల్ ఛార్జ్ సెక్రటరీ, జిల్లా న్యా య సేవాధికార సంస్థ ఎం.ప్రదీప్‌కుమార్ విజిట్ చేశారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ ఉచిత న్యాయ సహాయం, న్యాయ సహాయ రక్షణ సలహా వ్యవస్థను వివరించారు. పారా లీగల్ వాలంట రీలు, లీగల్ ఎయిడ్ క్లినిక్స్ విధి విధానాలు తెలిపారు. ఏవైనా సమస్యలుంటే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కడప వారిని సంప్రదించవచ్చన్నారు. కార్యక్రమం లో జైలు అధికారులు, సిబ్బంది, ఖైదీలు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

**దువ్వూరు, జూన్ 17, ప్రభాతవార్త:**



ప్రతి వాహనదారుడు వాహనాలు నడిపే సమయంలో ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఎస్సై రాఘవేంద్రరెడ్డి తెలిపారు. శనివారం మండల పరిధిలోని మురళీనగర్‌మిట్ట వద్ద అలాగే జాతీయ రహదారిపై ఆంజనేయస్వామి దేవాలయం వద్ద వాహనాలు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వాహనాలకు సంబంధించిన రికార్డులు సక్రమంగా లేని వారికి జరిమానా విధించారు. అలాగే కౌన్సెలింగ్ నిర్వహించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. వాహనం నడిపే సమయంలో వాహనానికి చెందిన పత్రాలు ఉంచుకోవాలని సూచించారు.

## ఆణిముత్యాలు సాధన కోసం పోటీ పడి చదవండి

### - ఎంఈవో త్యాగరాజు

**తంబళ్లపల్లె, జూన్ 17, ప్రభాతవార్త:**



విద్యార్థుల ఉన్నతి కోసం రాష్ట్ర సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించిన ఆణి ముత్యాలు కోసం విద్యార్థులు పోటీ పడి చదివి ప్రభుత్వ సత్కారం పొందాలని ఎంఈవో త్యాగరాజు విద్యార్థులకు బోధించారు. శనివారం తంబళ్లపల్లె మోడల్ స్కూల్లో ప్రిన్సిపల్ హేమంత్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఆణిముత్యాల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పాఠశాలలో పదో తరగతి, మొదటి, ద్వితీయ, తృతీయ ర్యాంకులు సాధించిన పల్లవి, మైథిలి, వేదశ్రీలను సత్కరించి రూ.3వేలు, రూ.2వేలు, రూ.1000 నగదుతో పాటు మెడల్స్, ధ్రువపత్రాలు పంపిణీ చేసి వారి తల్లిదండ్రులను దుశ్శాలువాలతో సత్కరించి ప్రోత్స హించారు. జడ్పీ హైస్కూల్లో భవిత, మెహతాజ్, మేఘనకు పై విధంగా నగదుతో పాటు సన్మాన కార్యక్రమం ఎనిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీనివాసులు, ఎంపీటీసీ సరోజమ్మ, ఆర్‌బీకే ఛైర్మన్ రెడ్డి మల్‌రెడ్డి, మోడల్ స్కూలు ఛైర్మన్ సలీం, హైస్కూలు ఛైర్మన్ సురేష్‌లు మాట్లాడుతూ గతంలో విద్యార్థుల సౌకర్యాలపై ఏ ప్రభుత్వం పట్టించుకున్న దాఖలాలు లేవని నేటి సీఎం జగన్ ముందస్తుగా జగనన్న విద్యా కానుక పంపిణీతో పాటు ఆణిముత్యాలు పథకంలో పిల్లల హృదయాల్లో నిలిచిపోయారన్నారు. ప్రతి పాఠశాలలో వంద శాతం ఉత్తీర్ణత సాధనకు కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, సుధాకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శ్రీనిధి రుణాలు వసూలు చేయకపోతే భవిష్యత్తు లేదు

### - డీఆర్‌డీఏ పీడీ సత్యనారాయణ

**తంబళ్లపల్లె, జూన్ 17, ప్రభాతవార్త:**



తంబళ్లపల్లె మండలంలోని శ్రీనిధి రుణ బకాయిలు చెల్లించకపోతే ఐకేపీకి భవిష్యత్తు ఉండదని డీఆర్‌డీఏ పీడీ సత్యనారాయణ హెచ్చరించారు. శనివారం ఐకేపీ కార్యాలయంలో ఏరియా కోఆర్డినేటర్ సురేష్‌కుమార్‌రెడ్డి, ఏపీఎం గంగా ధర్ ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశం జరిగింది. ఈ సంద ర్భంగా పీడీ మాట్లాడుతూ మండలంలోని మహిళా సంఘాలకు ఎలాంటి పూచీ కత్తు లేకుండా శ్రీనిధి ద్వారా విరివిగా రుణాలు పంపిణీ జరిగిందని ఆ శ్రీనిధి బకాయిలు చెల్లించకపోవడం విచారకరమన్నారు. శ్రీనిధి రుణ బకాయిలు వసూలు చేయడంలో సంఘ మిత్రలు, వీవో సభ్యులదే కీలక పాత్ర వహిం చాల న్నారు. శ్రీనిధి రుణాల ద్వారా గ్రామాల్లోని మహిళా సంఘ సభ్యులు ఎంతో అభివృద్ధి చెందారని ఆ రుణాలు తిరిగి చెల్లించడంలో అలసత్వం వహించడం సరికాదన్నారు. ఈ రుణాల పంపిణీ సంఘ మిత్రలు, వీవోల అనుమతి లేకుండా జరగదని ఆ రునాల వసూళ్లపై దృష్టి సారించాలన్నారు. శ్రీనిధి రుణ బకాయిలు వసూలు చేస్తే మిగతా సంఘ సభ్యు లకు రుణ సౌకర్యం ఉంటుందని బకాయిలు వసూలు కాకుండా ఐకేపీకి భవిష్యత్తు ఉండదని నేటి నుంచే రుణాల వసూళ్లపై రుణగ్రహితలను ఆశ్రయించాలన్నారు. శ్రీనిధి రుణ బకాయిలు పేరుకు పోయాయని ఆరు మండలాల ఐకేపీ ఏపీఎంలు, సీసీల చొరవ చూపి సంఘ మిత్రలు, వీవో సభ్యుల సహకారంతో శ్రీనిధి నిధులు వసూలు చేసి మరొకరికి అవకాశం కల్పించకుండా సహకరిం చాలన్నారు. కార్యక్రమంలో శ్రీనిధి మేనేజర్ అమరావతి, ఏసీ సురేష్‌కుమార్‌రెడ్డి, జెండర్ ఏపీఎం కిజర్‌సాబ్, ఎఫ్‌పీఓ ఏపీఎం గంగార్జున, ఆరు మండలాల ఏపీఎంలు, సీసీలు, సంఘమిత్రలు, వీవోసభ్యులు పాల్గొన్నారు.

## ఐసెట్‌లో ఆర్టీడి విద్యార్థుల ప్రతిభ

**ప్రొద్దుటూరు అర్బన్ జూన్ 17, ప్రభాతవార్త**



మే నెలలో నిర్వహించిన ఐ సెట్ పరీక్ష ఫలితాలలో స్థానిక మైదుకూరు రోడ్డులోని రాణీ తిరుమల దేవి డిగ్రీ కళాశాల విద్యార్థులు చక్కని ర్యాంకులతో ప్రతిభ కనబరిచారని కళాశాల ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన కళాశాలలో కరస్పాండెంట్ తరుణేందు శేఖర్, అధ్యాపక సిబ్బంది తో కలిసి ఐసెట్ లో ప్రతిభ కనబరిచిన కళాశాల విద్యార్థులు వందన (514 ర్యాంకు), లిఖిత (1970 ర్యాంకు)లను అభినందించారు. అనంతరం మాట్లాడుతూ తమ కళాశాలలో విద్యార్థిని విద్యార్థులు చేరిన రోజు నుండి ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తామని, ఐసెట్, పీజీ సెట్, బ్యాంక్, గ్రూప్స్‌కు నిష్ణాతులైన అధ్యాపకులతో శిక్షణ అందిస్తామని వివరించారు. ఈ విద్యా సంవత్సరం నుండి నాలుగు సంవత్సరముల హనర్స్ డిగ్రీ (డిగ్రీ, పిజి) సింగిల్ సబ్జెక్టు విధానంలో అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని, ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులు సద్వినియోగం చేసుకొని త్వరగా తమ కళాశాలలో అడ్మిషన్ పొందాలని సూచించారు.

## ఆర్ట్ అండ్ డిజైన్ ఎంట్రెన్స్ టెస్టు రద్దు

**వైవీయూ జూన్ 17, ప్రభాతవార్త**

కడప నగరంలోని డా.వైఎస్సార్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీలోని బ్యాచి లర్ ఆఫ్ డిజైన్, ఫైన్ ఆర్ట్స్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించాల్సిన ప్రవేశ పరీక్షను రద్దు చేసినట్లు టెస్ట్ కన్వీనర్ %ఁ% యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య ఈసీ సురేంద్రనాథ్ రెడ్డి తెలిపారు. సాంకేతిక కారణాల వల్ల ఈ నిర్ణయం తీసుకున్నట్లు శనివారం ఓ ప్రకటనలో వెల్లడించారు. కన్వీనర్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య ఈసీ సురేంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ ఏపీ రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఆదేశాల మేరకు ఇంటర్/డిప్లొమాలో సాధించిన మార్కులు ఆధారంగా అడ్మిషన్ ప్రక్రియ చేపడతామని తెలిపారు.మెరిట్, రిజర్వేషన్స్ తప్పకుండా పాటిస్తామని తెలిపారు.

## తెదేపా ఉపాధ్యక్షుడిగా నందిపల్లె రామగంగిరెడ్డి

**వేంపల్లె, జూన్ 17, ప్రభాతవార్త :**



కడప పార్లమెంట్ నియోజకవర్గ తెదేపా ఉపాధ్యక్షుడిగా నందిపల్లె రామగంగిరెడ్డిని నియమించారు. ఆయన చాలా ఏళ్లుగా తెదేపాలో కొనసాగుతున్నారు. ఆయన పార్టీకి చేసిన సేవలను గుర్తించి నియోజకవర్గ తెదేపా ఇన్ ఛార్జి మారెడ్డి రవీంద్రనాథరెడ్డిని ఈ పదవిని ఇవ్వాలని అధిష్టానం దృష్టికి తీసుకు వెళ్లారు. తనకు పదవి రావడం చాలా సంతోషంగా ఉందని, ఇందుకు సహకరించిన బీటెక్ రవి, ప్రతి ఒక్కరికీ రామగంగిరెడ్డి ధన్యవాదాలు తెలిపారు. తెదేపా వేంపల్లె మండల కన్వీనరు రామమునిరెడ్డి శనివారం రామగంగిరెడ్డిని కలిసి అభినందనలు తెలిపారు. అంకిత భావంతో పనిచేసి తగిన గుర్తింపు తెచ్చు కోవాలని తెలిపారు. ఈయన వెంట యూనిట్ మెంబరు జబీబుల్లా ఉన్నారు.

## టిబి వ్యాధిగ్రస్తులకు పోషకాహార కిట్లు పంపిణీ

**ప్రొద్దుటూరు అర్బన్ జూన్ 17, ప్రభాతవార్త**



పట్టణంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలోని టిబి యూనిట్ నందు ప్రధానమంత్రి టిబి ముక్త భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా టిబి వ్యాధి చికిత్సలో వున్న పేద వ్యాధిగ్రస్తులకు శనివారం స్థానిక మట్టి మసీదు వ్యాధి నివాసి అయిన కాగితాల మహమ్మద్ షఫి 15 మందికి పౌష్టికాహార కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి నెల టిబి వ్యాధిగ్రస్తులకు వేరుశనగపప్పు, పెసర పప్పు, బెల్లం, ఖర్జూరం, గోధుమపిండి, గోధుమ రవ్వ, రాగిపిండి తో కూడిన పౌష్టికాహార కిట్లను పంపిణీ చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిబి యూనిట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శివ ప్రసాద్ రెడ్డి, డిప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్ (లెప్రసీ) శివశంకరయ్య, టిబి యూనిట్ సూపర్ వైజర్స్ మాధవ రెడ్డి, హ్యాస్మేన్ బాషా, టిబి హెల్త్ విజిటర్స్ గురుప్రసాద్, సిద్దారెడ్డి, విజయ్, రఘు, చందు పాల్గొన్నారు.

## రైతు భరోసా కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ

**ఖాజీపేట జూన్ 17, ప్రభాతవార్త**



శనివారం నాడు ఉదయం 9 గంటల ప్రాంతంలో జిల్లా వ్యవసాయ అధికారి నాగేశ్వరరావు పుల్లూరు రైతు భరోసా కేంద్రాన్ని ఆకస్మాత్తుగా తనిఖీ చేశారు. పరికరం పనితీరు పచ్చి రొట్టె విత్తనాలు, ఎరువుల పంపిణీ, రికార్డులు తనిఖీ చేశారు. తదనంతరం రైతుల పొలాల్లో రైతు భరోసా కేంద్రం సిబ్బంది ప్రస్తుతం నిర్వహిస్తున్న మట్టి నమూనా సేకరణ విధానాన్ని పర్యవేక్షించి సిబ్బందికి తగు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. ఖాజీపేట వ్యవసాయ అధికారి నాగార్జున మాట్లాడుతూ ఖా జీపేట మండలం నుంచి 402 నమూనాలను సేకరించి సాయిల్ టెస్టింగ్ ల్యాబ్ కడప కు పంపడం జరుగుతుంది అని చెప్పారు.

## ఫ్యామిలీ డాక్టర్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

### డాక్టర్ ప్రసన్నలక్ష్మి



**వీరబల్లి జూన్ 17, ప్రభాతవార్త**

ఫ్యామిలీ డాక్టర్ సేవలు సద్విని యోగం చేసుకోవాలని మండల వైద్యాధికారిని ప్రసన్న లక్ష్మి తెలి పారు. మండలం లోని తాటిగుంట పల్లి పంచాయతీ లోని షికారు పాలెంలో శనివారం నిర్వహించిన 104 వైద్య సేవలలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం ప్రలకు ఎంతో మెరుగైన వైద్య సేవలు 104 సహాయంతో వారి ఇంటి ముందుకే తీసుకొచ్చిందన్నారు. ఈ వైద్య సేవలు ముఖ్యంగా గర్భిణీ మహిళలు ప్రతి సారి ఆస్పత్రికి వెళ్ల కుండా వారి ఇంటి వద్దనే వారికి అవసరమైన పరీక్షలు అయిన బీపీ, షుగర్ పరీక్షలు ఉచితంగా చేసి వారికి ఉచితంగా మం దులు ఇస్తారన్నారు. కేవలం గర్భిణి మహిళలే కాకుండా ప్రజలందరూ కూడా 104 వైద్య సేవలను సద్వినియోగం చేసుకొని వారి ఇంటి వద్దనే వైద్యం చేయించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో 104 సిబ్బంది, ఎమ్మెల్ హెచ్ పి స్వాతి, ఏఎన్ఎం శ్రీదేవి, ఎం పి హెచ్ ఎ స్వామి, డిఈఓ మోహన్, ఆశా వైద్య ఇబ్బంది పాల్గొన్నారు.

## జడ్పి పాఠశాలలో జగనన్న ఆణిముత్యాలు



**ఖాజీపేట జూన్ 17,ప్రభాతవార్త**

ఖాజీపేట మండలంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జగ నన్న ఆణి ముత్యాలు కార్యక్రమా నికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటు వంటి ఏపీ ఐఐసీ రాష్ట్ర డైరెక్టర్ శ్రీ. దుగ్గిరెడ్డి గంగాధర్ రెడ్డి విచ్చేసి విద్యార్థులకు చక్కటి సందేశం అందజేసినారు. రాబోయే తరాలలో విద్యార్థులు ఉన్నత శిఖరాల అధిరోహించాలని మన ముఖ్య మంత్రివర్యులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆకాంక్షలు పాఠశాలలో రూపు రేఖలు మార్చి ప్రైవేట్ స్కూల్లోకు దీటుగా పాఠశాలను అభివృద్ధి చేస్తూ ఎన్నడు లేని విధంగా దిన దిన అభివృద్ధి చెందుతూ మంచి మార్కులతో ఉన్నత శిఖ రాల అధిరోహించాలని చెప్పారు. జగనన్న ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలలో భాగంగా పాఠశాలలో అభివృద్ధి పిల్లలలో నూతన ఉత్సాహాన్ని నిం పేందుకు జగనన్న ముత్యాల కార్యక్రమం శ్రీకారం ఇంకా విద్యార్థులు ఉన్నత శిఖరాల అధిరోహించాలని. జగనన్న ఆకాంక్షాన్ని అని అన్నారు. దుగ్గిరెడ్డి గంగాధర్ రెడ్డి పదవ తరగలో మొదటవ ర్యాంకు విద్యార్థికి 3000 రూపాయలు. రెండవ ర్యాంకు 2000 రూపాయలు, మూడవ ర్యాంకు, 1000 రూపాయలు విద్యార్థు లకు బహుమానం పదోన్న వస్త్రాం చేశారు. విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఏపీఐఐసీ డైరెక్టర్ గంగాధర్ రెడ్డి ఖాజీపేట వైస్ ఎంపీపీ దుగ్గిరెడ్డి సిద్దు చంద్ర భాస్కర్ రెడ్డి హెడ్మాస్టర్ పి శివశంకర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

## చిన్న పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించండి



**లక్కిరెడ్డిపల్లె, జూన్ 17, ప్రభాతవార్త:**

3 సంవత్సరాలు నిండిన పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించాలని సీడీపీవో పద్మావతి పేర్కొన్నారు. శని వారం చింతకుంటవాండ్లపల్లె అంగన్‌వాడీ కేంద్రాలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పూర్వ ప్రాథమిక విద్య ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్ పట్ల ప్రజలకు అవగాహన కలిగించేందుకు శ్రీశిశు సంక్షేమ శాఖ ఏర్పాటు చేసిన కార్యక్రమం యొక్క ప్రచార బాధ్యతలను ఐసీడీఎస్ అధికారులు కార్యకర్తలు చేపట్టి అవగాహన కల్పిస్తున్నామన్నారు. చిన్నారుల మనోవికాసాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక సిలబస్ తయారు చేశారని సదరు సిలబస్ మేరకు చిన్నారులకు ఆట పాటల ద్వారా విద్యను నేర్పిస్తామన్నారు. పిల్లలు ఆరోగ్యంగా ఉండేందుకు పౌష్టికాహారం పేర్లతో వివిధ రకాల ఆహార పదార్థాలను తినిపిస్తారని ఫలితంగా చిన్న పిల్లలు ఆరోగ్యంగా ఉంటారన్నారు. బాలింతలు, గర్భవతులు బాలామృతం పాలు, గుడ్లు, ఆకు కూరలు తప్పకుండా అందించాలన్నారు. ప్రతి నెలా పిల్లవాడి బరువు పరిశీలించి పిల్లవాడు ఎదుగుదలకు మంచి ఆహారాన్ని అందించాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, దాటీబీ, అంగన్‌వాడీ కార్యకర్తలు అయేషా, రత్న, మల్లికా బేగం, సుకుమారి, రమీజా,స్వప్న, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జగనన్న ఆణిముత్యాలులో విద్యార్థినికి నగదు బహుమతి



**కమలాపురం, జూన్ 17, ప్రభాతవార్త:**

జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమంలో భాగంగా ఏపీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ జూనియర్ కాలేజీలో 2వ సంవత్సరం సీఈసీ చదువుతున్న ఎల్.విష్ణుప్రియకు శనివారం స్థానిక ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి, కలెక్టర్ విజయరామ రాజు నగదు బహుమతి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువులో ప్రతిభ కనబరిచినందుకు జగనన్న ఆణిముత్యాలకు ఎంపిక కావడం అభినంద నీయమని మరింత మంది విద్యార్థులు స్ఫూర్తిగా నిలవాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ మేరకు రూ.50వేలు నగదు బహుమతిని విద్యార్థినికి అంద జేశారు. విద్యార్థినిని ప్రిన్సిపల్ తులసమ్మ, ఉపాధ్యాయులు అభినందించారు.

